# ఢిల్లీ బానిసలకు ఓటేయొద్దు

**ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**

వర్గల్, నవంబర్ 3: కాంగ్రెస్, బీజేపీలు ప్రజలకు ఏం చేశాయని ఓట్లడుగుతాయని ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం మండలంలోని సామలపల్లి, మా దారం, నెంటూర్, గిర్మాపూర్, గోవిందాపూర్, జబ్బాపూర్, మైలారం, చౌదర్‌పల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ ప్రచారానికి మహిళలు బోనాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన బీఆర్‌ఎస్‌కే మద్దతు తెలిపి మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బాలమల్లు, ఎంపీపీ లతారమేశ్‌గౌడ్, ఎంపీటీసీలు శ్యామలాసాదుల్లాగౌడ్, సజనీతాభిక్షపతిరెడ్డి, బీఆర్‌ఎస్ వర్గల్ మండల అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా యూత్ అధ్యక్షుడు నాగరాజు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బాల్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి, లింగ రాములు, లింగ కిష్టయ్య, సింగిల్ విండో మాజీ చైర్మన్ రాఘవరెడ్డి, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు జయరాములు గౌడ్, కనుకరాజు, పడిగె రాజు, చింతల గజేశ్, పాశం శ్రీనివాస్‌రెడ్డి, మైలారం ప్రభాకర్ పాల్గొన్నారు.



నెంటూరులో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

## అభివృద్ధికి పట్టం కడదాం

**ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 3: అభివృద్ధికి పట్టం కడదామని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కొండపాక ఎంపీపీ రాగుల సుగుణాదుర్గయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీజేపీలకు చెందిన 20 మంది నాయకులు గులాబీ కండువా కప్పుకున్నారు. గంగుల నరేశ్‌యాదవ్, మిట్టపల్లి రాజు, గొట్ట ప్రభాకర్, మోత్కు మహేశ్, దుద్దెడ అజయ్ గౌడ్, చంది రాజేశ్, రాములు, అజయ్ యాదవ్, దండ్ల భాను, కెమ్మెర ప్రశాంత్, పుల్ల నవీన్ తదితరులు సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై కారెక్కారు. ఈ సందర్భంగా ఎఫ్‌డీసీ చైర్మన్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాధర్, ఉపసర్పంచ్ బట్ట వెంకటేశ్, దర్గా సర్పంచ్ పిడిశెట్టి శ్రీనివాస్, ఆత్మ కమిటీ డైరెక్టర్ చిరంజీవి, గొట్టె ఐలయ్య, ఎల్లాగౌడ్ ఉన్నారు.



గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

# నామినేషన్ ప్రక్రియ షురూ..

- 13న స్క్రూటినీ, 15న ఉపసంహరణ
- జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్

సిద్దిపేట అర్బన్, నవంబర్ 3: జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో శాసనసభ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైందని జిల్లా ఎన్నికల అధికారి, సిద్దిపేట కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో సీపీ శ్వేతతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైందని.. నామినేషన్ వేసేందుకు నవంబర్ 10వ తేదీ చివరి రోజు అని, 13న స్క్రూటినీ, 15న ఉపసంహరణ ఉంటుందన్నారు. నామినేషన్ ఉప సంహరణ తర్వాత ర్యాండమైజేషన్ నిర్వహించి ఉద్యోగులను, ఈవీఎంలను కేటాయిస్తామన్నారు. ఈసీఐ మార్గదర్శకాల ప్రకారం నామినేషన్ వేసిన అభ్యర్థి 24 గంటల్లోగా అఫిడవిట్ అప్‌లోడ్ చేయాలన్నారు. సంబంధిత రిటర్నింగ్ అధికారి అఫిడవిట్‌ను నోటీస్ బోర్డుపై ఉంచుతారని.. అఫిడవిట్‌లో పోలీస్ కేసులు, కోర్టు శిక్షలు, ఆర్థిక పరిస్థితి, విద్యార్హత వివరాలు ఉంటాయని వివరించారు. ఎన్నికల ర్యాలీలు సభలు, వాహనాలు తదితర అనుమతుల కోసం రాజకీయ పార్టీలు, పోటీ చేసే అభ్యర్థులు 48 గంటల ముందు రిటర్నింగ్ అధికారికి సువిధ యాప్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 24 గంటల్లోపు ఆర్‌ఓ అనుమతి ఇస్తారని చెప్పారు. పోటీ చేసే అభ్యర్థులు పోలింగ్ వరకు మూడు రోజులు వారి క్రిమినల్ కేసులు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటన ఇవ్వాలన్నారు. ఓటర్లు వారి వివరాలను తెలుసుకునేందుకు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన 1950 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలని.. 24 గంటలు అందుబాటులో ఉంటుందని తెలిపారు. సీ విజిల్ యాప్ ద్వారా ఎవరైనా ఎన్నికల నిబంధనల ఉల్లంఘనపై ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఈసారి 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, 40 శాతం వైకల్యం ఉన్న దివ్యాంగులకు పోస్టల్ బ్యాలెట్ పద్ధతిలో ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం కల్పించామన్నారు. దీనికి నవంబర్ 8వ తేదీన రిటర్నింగ్ ఆఫీసర్‌కు 12డీ ఫామ్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.




మాట్లాడుతున్న సీపీ శ్వేత, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

**నామినేషన్ కేంద్రాల పటిష్ట బందోబస్తు**

జిల్లా ఎన్నికల అధికారి ఆదేశానుసారం ఎంసీసీ, ఎఫ్‌ఎస్‌టీ, ఎస్‌ఎస్‌టీ, వీఎస్‌టీ టీమ్‌లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది 24 గంటలు విధులు నిర్వహిస్తారని సీపీ శ్వేత తెలిపారు. జిల్లాలోని 4 నామినేషన్ కేంద్రాల వద్ద సంబంధిత ఏసీపీల ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. నామినేషన్ కేంద్రాల చుట్టూ పరిసర ప్రాంతాల్లో 100 మీటర్ల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. నామినేషన్ కేంద్రం వద్దకు మూడు వాహనాలు, అతనికి సంబంధించిన నలుగురు మొత్తం ఐదుగురికి మాత్రమే నామినేషన్ కేంద్రంలోకి అనుమతి ఉంటుందని వివరించారు. ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీపీ, కలెక్టర్ కార్యాలయంలో సోషల్ మీడియాపై ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజాశాంతికి భంగం కలిగించేలా, వ్యక్తులను, పార్టీలను ఉద్దేశించి వారి మనోభావాలు దెబ్బతీసేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టవద్దని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దని, దాని గురించి పూర్తిగా తెలుసుకున్న తర్వాతనే ఒక అవగాహనకు రావాలన్నారు.

## మొదటి రోజు మూడు నామినేషన్లు

గజ్వేల్, నవంబర్ 3: గజ్వేల్ అసెంబ్లీ స్థానానికి మొదటి రోజు మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. గజ్వేల్ రిటర్నింగ్ అధికారి బన్సీలాల్‌కు నామినేషన్ పత్రాలను ఇద్దరు అభ్యర్థులు అందజేశారు. అందులో తమిళనాడుకు చెందిన రాజన్(స్వాతంత్ర) అభ్యర్థిగా నామినేషన్ పత్రాలను సమర్పించగా హుజూర్‌నగర్‌కు చెందిన తపవత్ సుమన్ రెండు సెట్లను(స్వాతంత్ర) సమర్పించారు. రిటర్నింగ్ అధికారి ఐవోసీ కార్యాలయం వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## జిల్లా ఎన్నికల అధికారిని కలిసిన వ్యయ పరిశీలకుడు

సిద్దిపేట అర్బన్, నవంబర్ 3: శాసనసభ సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాకు వచ్చిన దుబ్బాక(41), గజ్వేల్(42) నియోజకవర్గాల వ్యయ పరిశీలకుడు ఏ.వెంకటేశ్‌బాబు, సిద్దిపేట(33), హుస్నాబాద్(32) నియోజకవర్గాల ఎక్స్‌పెండీచర్ అబ్జార్వర్ వివేక్ కుమార్ సిన్హాలను సిద్దిపేట పట్టణ శివారులోని హరిత మినర్వా హోటల్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు జిల్లాలో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియ గురించి కలెక్టర్ వివరించారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేలా అధికార యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టిందని తెలిపారు.



వ్యయ పరిశీలకుడికి మొక్క అందిస్తున్న జిల్లా ఎన్నికల అధికారిని ప్రశాంత్‌జీవన్ పాటిల్

# కేసీఆర్‌తోనే పల్లెల అభివృద్ధి

- సంక్షేమ సర్కారును దీవించండి
- ప్రజల సమస్యలు తెలిసిన నాయకుడిని గెలిపిద్దాం
- బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణశర్మ




అనంతసాగర్‌లో ప్రచారం చేస్తున్న వేలేటి రాధాకృష్ణశర్మ

జగదేవ్‌పూర్, నవంబర్ 3: పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, అభివృద్దే ప్రధాన ఎజెండాగా పని చేస్తున్న సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదించి గెలిపించాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణశర్మ అన్నారు. శుక్రవారం మండలంలోని తిమ్మాపూర్, అనంతసాగర్, గోపాల్‌పూర్ గ్రామాల్లో మండల, స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి పనులు ఏ గ్రామానికెళ్లినా కండ్లకు కట్టినట్లు కనిపిస్తున్నాయన్నారు. భగీరథ ద్వారా ఇంటింటికీ నల్లా నీరు అందుతుందన్నారు. వాడవాడలా వీధి దీపాలు, డంపింగ్‌యార్డులు, వైకుంఠధామాలు, కుల సంఘాల భవనాలు, ఫంక్షన్ హాళ్లు, మహిళా భవనాలు, కొత్త పంచాయతీల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొత్త జీపీ భవనాలు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు ఇలా చెప్పుకుంటూ పోతే వందలాది అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని, రైతుబాంధవుడు సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం అని పిలుపునిచ్చారు. ఎన్నికల వేళ కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు వింటే ఆగమయితం అన్నారు. అంతకుముందు మూడు గ్రామాల సర్పంచ్‌లు లావణ్యామల్లేశం బాల్‌లక్ష్మీఐలయ్య, మండల నాయకులతో కలసి మేనిఫెస్టోను వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలేశంగౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ గుండా రంగారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎక్బాల్, జగదేవ్‌పూర్ ఎంపీటీసీ కవిత, స్థానిక ఎంపీటీసీ కిరణ్‌గౌడ్, నాయకులు సుమన్, పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.

## జోరుగా బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం

చేగుంట, నవంబర్ 3: బీఆర్‌ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా మండలంలోని గ్రామాల్లో సర్పంచ్‌లు, కార్యకర్తలు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. చేగుంట మండల పరిధిలోని పోతాన్‌పల్లి, మక్కరాజుపేట తదితర గ్రామాల్లో శుక్రవారం బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు రంగయ్యగారి రాజిరెడ్డి, ఎంపీపీ మాసుల శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి కేసీఆర్ ప్రభుత్వం చేపట్టి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఓటర్లకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొమ్మిదేండ్ల పాలనలో రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించిందని తెలిపారు. సకలజనులు సమ్మతంగా బీఆర్‌ఎస్ మేనిఫెస్టో ఉందని పేర్కొన్నారు. ఆసరా పింఛన్ల పెంపు, రైతు బంధు పెంపు, రూ.400కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు పేదల అభ్యున్నతికి పాటుపడతాయన్నారు. సౌభాగ్యలక్ష్మి పథకం, ఇంటింటికీ కేసీఆర్ బీమా, గృహలక్ష్మి వంటి పథకాలపై అవగాహన కల్పిస్తూ ఓట్లు అభ్యర్థించారు. కారు గుర్తుకు ఓటేసి ఎంపీ ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు ప్రచారానికి వచ్చిన నాయకులతో మాట్లాడారు. కత్తి దాడిలో గాయపడి దవాఖానలో చికిత్స పొందుతున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకొని రావాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కారింగుల సంతోషసిద్దిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల సమన్వయ కమిటీ సభ్యుడు రంగయ్యగారి రాజిరెడ్డి, ఎంపీపీ మాసుల శ్రీనివాస్, తీగుళ్ల వేణుగోపాల్‌శర్మ, నాయిని రాజ్‌గోపాల్, పట్నం తానీషా, సర్పంచులు బుడ్డ స్వర్ణలతాభాగ్యరాజ్, వడ్డెపల్లి తిరుమలానర్సింహులు, కొటారి అశోక్, ఉపసర్పంచ్ సంతోష్‌కుమార్, డైరెక్టర్ గూళ్ల సిద్ధిరాములు, మహ్మద్ ఆలీ, ఎర్ర యాదగిరి, ఊరడి యాదగిరి, లక్ష్మణ్, అన్నం రవి, మక్కరాజుపేటలో ఎంపీటీసీ బండి కవిత విశ్వేశ్వర్, మాజీ ఎంపీటీసీ బాల్‌నర్సింహులు, యాదవరెడ్డి, రాజిరెడ్డి, బాబురావు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



చేగుంట మండలం పోతాన్‌పల్లిలో కారుకే ఓటేస్తామంటున్న వృద్ధులు